
తాండవప్రక్రియ,
ఖండనఖండనం

వేదాంతగ్రంథాలు

శ్రీపరదేవతాయైనమః

తాండవకృష్ణీయ

మండనఖండనం.



శ్రీమత్సత్ప్రిదపర్తి వంశ తిలకం కౌండిన్య గోత్రోద్భవం । శ్రీశేషాచల పండితోత్తమ సుతం విద్యాగురుం భాస్వరం । జ్యోతిశ్శాస్త్ర సుధాబ్ధిమంథనల సద్ధీమందరాద్రిప్రదం। విద్యాపూర్ణమహం భజామి సతతం శ్రీబాలపూర్ణాభిధం॥

సకలకర్మానుష్ఠానతత్పరులారా !

మహారాజరాజశ్రీ శ్రీరాజా అంకితం వేంకటజగ్గారావు బహద్దరు షేరుమహమ్మదుపురంజమీందారువారు తమచే నియోగింపబడు, శ్రీమార్క యచ్చార్య జ్యోతిస్తంత్ర స్వతంత్ర విద్వత్తాండవ కృష్ణార్య దైవవిచ్చక్రవర్తిగారిచే రచింపబడినట్టి శ్రీపరీధావిసంవత్సర శాస్త్రదృక్సిద్ధపంచాంగము, నావ్రిభుమణులచే బంపబడి, యందలి గుణదోషములను విమర్శించి దెలియజేయమని వారియాజ్ఞాపురస్కారముగ నొకపత్రికను గూడ బంపించియుంటిరి, అందలి గుణ

దోషములను గ్రహించి, గుణములనుమాత్రము ప్రకటించుటే యుధర్మమైయున్నను ఈశాస్త్రసంరక్షణమును జేయుటదలంచు నాసత్ప్రభృతుల నాక్షేపోల్లంఘనంబు జేయఁగూడదను నిశ్చయముతో నిదియు ప్రథమకర్తవ్యాంశమని దలంచి, అందరి గుణదోషములను స్థాలీపులాకన్యాయంబుచే కొన్నిటిని మాత్రము మండన ఖండనపూర్వకముగ, ప్రకటింపకుతూహలత నొందితిని.

ఈపంచాంగముయొక్క ముఖపీఠికయందలి వైదిక సాంప్రదాయానుసారముగ, రవ్యాది గ్రహములను మనోజ్ఞముగ వ్రాసిరి. అందలి ఈశాన్యసమీపమందు, భవానీ శంకరుల యొక్క నారాయణ ప్రీతిమనుకు, ఆగ్నేయసమీపమందు నక్షత్రశోధనకాలాపరశేఖరంబును కూడ వ్రాయుచు, సూర్యప్రతిమను పుర్భాగంబున, పృథగోంకార విశిష్ట, ద్వాదశవిశ్వాయసూర్యాయ్యమ్॥ అను సౌరమంత్రమును వ్రాసిరి, ఇచట సూర్యప్రతిమను వ్రాయుటవలన, ఈసౌరమంత్రముండుట బాగుగ నేయున్నది, కాని నక్షత్రశాలాధోభాగంబునందుగూడ ఈసౌరమంత్రమును నాగరాక్షరములతో వ్రాయుటను వీరి యాశయము దెలియలేదు, ఇందువిషయమై తమపంచాంగమునందిచట ఈమంత్రము ప్రయోజనము కారణము వ్రాసియుండలేదు, గాని విశిష్టాభిప్రాయము దెలియుననంతరము, నీవిషయమై మేమంత చర్చించుట కవసరములేదు, ఈరవ్యా

జిప్రతిస్పందకములు చూపరులకు మనోజ్ఞమునై ఆహ్లాదంబును కేయుచున్నవి ఇది జ్యోతిశ్శాస్త్రవిషయకధర్మంబు గాన, శ్లో॥ ప్రాగాద్యారవికుక్షి లోహితతమస్స్వోర్ముదు విభ్వాన్తరయః॥ అను జ్యోతిశ్శాస్త్ర సిద్ధాన్త[illegible] సారముగ, రవ్యాదిశనైశ్చరాంత సప్తగ్రహాంబులను చంద్రపాతంబగు రాహువును యథోక్తంబుగ ప్రాగాదిదిశలయందు వ్రాయుచు, ఏతన్మధ్యంబున హరిహరాత్మక ప్రతిస్పందకంబును వ్రాసినయెడల నతిమనోజ్ఞమై సకల జనాహ్లాదకంబై యుండగలదని నేను మనోత్సాహ వక్కాణింపగలను.

మఱియును, ఆచార్యులగువారు [illegible] [illegible] పండితులవద్ద శ్లో॥ [illegible] విద్వద్భూషణులైరవి కర్మాకర్మగ వినిర్ణయింపవలెను. గాని ప్రతిపద్యాంగమందు గురువందనాభివర్ణనపూర్వకంబుగు మంగళాచరణంబెచ్చటను గానరాదందున వీరియాశయమ్ము, అద్వైత మతాభినివేశక గురువందనంబు, విశిష్టాద్వైత మతస్థాంతర్హితా [illegible] విరుద్ధధర్మంబని సరా! శ్లో॥ [illegible] సామ్రాజ్య[illegible] చేతస్తది ధర్మవిరుద్ధంబని కాదా! మఱియు యీకారణములు గల్పించుకొనియున్నారు. కాని [illegible] ప్రబంధనిర్మాణసమయంబున స్వచికీర్షిత గ్రంథనిర్విఘ్నంబుకై, గురువందనాభివర్ణనపూర్వ

క మంగళాచరణంబు శిష్టాజనాచరణ ధర్మంబై యున్నదని ప్రాజ్ఞులకు విశదము.

౨. తులాంశదిఙ్నిర్ణయప్రశంస.

ఆచార్యులవారు, తమదృక్సిద్ధ పంచాంగమందటయు మాసవిభాగనిర్యాణ వీధ్యవసానమందు పశ్చిమతులాంశలు (రేఖాంశలు) ౮°-3౫'-30" అని వ్రాసిరి. ఇవి శ్రీవిరూపాక్ష జగద్గురు, పూర్వాశ్రమ, శ్రీమత్సర్వతంత్ర స్వతంత్ర సాంఖ్యాచార్య మహర్షి చిట్యాల నరసింహ దైవజ్ఞ సార్వభౌములవారిచే, జేయబడిన తిధికల్పవల్లియందుండు ౭·30' ప్రాగ్రేఖాంశలతో రమారమి మించుమించుగ తుల్యములై యున్నవి. ఇవి విశాఖపట్టణమునకు ఇదివరకే పూర్వరచియున్నవి ఈపట్టణము సౌరాద్యుజ్జయినీరేఖకు ప్రాగ్దిశయందుండుటచేత ప్రాగ్రేఖాంశలని చెప్పుటయుక్తమె అటువలెగాక నాచార్యులవారు పశ్చిమతులాంశలని వ్రాయుటచేతను దిగ్భ్రమగలిగి వ్రాసితిరో! లేక, లేఖకప్రమాదమో! అదియునుంగాక ముద్రాపణ సమయసంజాత వ్యత్యాసమో! తెలియదు, గాని రేఖాంశసంబంధము పంచాంగమందలి టిప్పణి గలిగియుండు నాగాన ఫలసైన్యమ్యము లేకుండుటకు ముందైనను దిగ్భ్రమదిద్దుకొనుట యుక్తము. లేక యథార్థమైనయెడల తులాంశదిగ్వ్యావర్గయాచార్యులగారిచే దెలియదగియున్నది.

3. తిథ్యాదిమహాక్షేపపరిశీలన.

సకలజన వ్యవహారయోగ్యంబగు తిథ్యాదికములు హిందూ విద్వద్వైశద్యముచే నూర్ధ్వతిర్యగ్భ్రమా వీథులయందు వ్రాసియుండిరి. ఇవి కలకత్తా బొంబయి మొదలగు పెద్దబజారులలో నుండు మహావీథులంబడి తెలియనిమనుజుడు ప్రతిగృహము తానుండుగృహంబని దలంచి వెతుకుచు నిజనివాసంబు గానక నెట్టుల నతిదుఃఖము నొందునో! అటువలెనే నవీనాచార్యులవారు గల్పించిన తిథ్యాది మహావీథులంబడి దిరుగుచు తుదకు వ్యవహారయోగ్యంబగు తిథ్యాదికములు కనిపెట్టలేక నతిదుఃఖితులై యుండవలసివచ్చును. కాన జనసామాన్యమునకెందు ప్రాచీనపద్ధతియే యుక్తంబని యందరికిని దోచగలదు.

౪. దృగదృగ్గత పరిశీలన.

కేవలదృక్సిద్ధగ్రహము (భూపృష్ఠగ్రహములు) చే తిథ్యాదికములు సాధించుటకు ప్రాచీన సిద్ధాంతకర్తల యభిప్రాయము కానట్లు స్పష్టమగుచున్నది. క్రాంతిమండలగత (వాస్తవభూమధ్య స్పష్ట) రవిచంద్రులచే తిథ్యాదికములు చేయవలయునని ప్రాచీన విద్వాంసుల యభిప్రాయమైయున్నది. వాస్తవమధ్యగ్రహసాధనమునకై తత్తత్కాలమునందు శారదాద్యానీత గ్రహములకు గలుగు వ్యత్యాసమును సవరించుకొనుచు కోవిదులు తిథ్యాదికములు చేయు సంప్రదాయము

గూడ గనుపించుచున్నది. ఇట్లుండుటవలనని ౪౦౦ సంవత్సరములకు పూర్వమున గల్పించు గ్రహలాఘవకర్త సౌరానీత చంద్రమధ్యమమందు తమకాలమునకు తొమ్మిదివిఘ్నలు తగ్గియున్నట్లు తమగ్రంథమునందు జెప్పియుండెనుగదా; అదిమొదలు పెక్కండ్రు మహావిద్వాంసులు దానివాస్తవమును దెలిసికొనిరో, లేక మహావిద్వాంసులందరు నాగ్రంథకర్తచెప్పినచొప్పున యంగీకరింపక దప్పుడనిరో, మరియేయేకారణములుగల్పించుకొనిరో, కొంతకాలమునపక్షేపంబుజేసియు మరికొంతకాలంబు ధనక్షేపంబుజేసియు నట్టిచంద్రునివలనను తిథ్యాదికములు జేసియున్నట్లు ౧౦౦ సంవత్సరములకు పూర్వమునుంచియు గనుపించుచున్నది. ఇప్పటికాలమునకు నట్టివ్యత్యాసము యున్నదో లేదో తక్వమును దెలియనున్న కోవిదులు గనుపరచియుండలేదు. అట్లున్నను యంత్రాధీనంబగుటవలన రాజాశ్రయములేక ప్రాచీనవిధిని యుల్లంఘించి యుండలేము యంత్రాదులవలన వాస్తవమన్యమును గనిపెట్టి సౌరాదులకు వ్యత్యాసంబుండిన సవరించుకొనుట న్యాయంబని నాబుద్ధికి దోచినది. యథార్థము దెలియునంతవరకు తృణజలూకాన్యాయంబువలె ప్రాచీనరీతిగ తిథ్యాద్యానయంబునవలన కర్మానుష్ఠానం బుచితంబని దోచుచున్నది.

౫. కాలనిర్ణయప్రకరణం.

కాలనిర్ణయ విషయంబున నాచార్యులవారు పూర్వో

ష్టులను సంస్కృతానుసారముగ తెలుపు మూర్ఖుచు తెవను శ్లో॥ యుగానాంత్రోఘునం యాతంతథా (కలియుగం) త్ర్యపం॥ అనుచోట (తధాయాతంయుగత్రిణాం) అనుకల్పించుటకు బదులుగ పొరపాటున కల్పించియుండుటే కాక నశైనచో దానికిఁగల యుక్తసందర్భంబు నాచార్యులవారిచే దెలియఁజగియున్నది.

౬. పంచాంగయుగ్మ పరిశీలన.

ఆచార్యులవారు చాలశ్రమచేసి సౌరదృక్సిద్ధభేదంబుచే ద్వివిధపంచాంగరచనముచేసి యుండిరి. భారత్యుయుగ్మరాజరహస్య. ద్విగుణ్యగ్మంబులవలె నీపంచాంగయుగ్మంబుగూడ చెల్లదగు నందుమోగకరణంబు గాకుండ ఉరెడుగాక శ్లో॥ నిస్వత్సరోస్త్రితిక్ర్పతిః కృతామసోయుణచేత్సాన్వర్థయామ్రుపా మెభుక్తైస్వయం హ్యస్వక్ర్పతం తతస్త్రాంధిరిద్ధంతశ్రద్ధాంతు ధజస్తువాస్యా॥ అనుకైదిక సూర్యభానోక్తిని తోల్పంబడకేకతాముకష్టించి రచించు పంచాంగంబు నాచార్యులవారికైనను శాస్త్రస్మార్తాది సర్వక్రియా కలాపంబుల కగ్రాహ్యంబైనదని యాచార్యులవారి స్వోక్తులవలననె దెలియబడుచున్నది. నామజ్యోతిష తంత్రస్వతంత్ర దైవవిద్వచ్చక్రవర్తి త్యాగి బిరుదములను బొంది ఈశాస్త్రసంరక్షణమును జేయుచుండుట నుహారాజాశ్రయులైయుండి సకలశాస్త్రాధ్యక్షులై విద్యాధికుల

ల రెంటితో నతిశయించుచుండు నాచార్యులవారు (పవనస నుస్థానముల వల్ల అరానర్థములను పొందువర్ణచతుష్టయ గృహ స్థులును తమకృప్తికొరకు భాగాలోధపరుచుకొని అసదాత్మ పక్షాభిమానులను వివాదాడి నిర్ణయార్థమై ప్రియత్నించు మా శిష్యవిధగణితశ్రమను దొలగించును) అను మొదలగు నుపదే శము స్వరచితప్రబంధాగ్రియ్యాంబును కూడ మిక్కిలిన్యాకప రుచుచు దృగదృగ్గతంబుల నిరుకునుబడి డోలాయమానంబు గ గృందుచున్నది. లోకమున నుపయోగించునటుల ద్విః న పంచాంగరచనము జేశితిమనుకొంటిరేమొ; ప్రకృతమునలో కమందు వ్యాపకమునున్న పంచాంగములు సబీజ నిర్బీజక గ్రాహపాత సౌర దృక్సిద్ధభేదములచె నైదువిధములై యున్నవని యాచార్యులవారికి దెలిశియుండవచ్చును. లోకోపకారవృత్తి నవలంబించితిమని రేమి అయిదువిధములుగ గణానుగతికముగ జేయవలశియుండవచ్చెరు గాని చక్కగ పరిశీలించి సర్వమత సమీకరణంబుజేశి లోకోపకారవృత్తితో నొకపంచాంగము నుజేశినయడల బహుశ్లాఘనీయమని తప్పక జెప్పవచ్చును.

2. శాస్త్రసిద్ధ ప్రశంస.

ఆచార్యులవారు శాస్త్రసిద్ధపంచాంగమందు సౌరమ తమునుమాత్రమె గ్రహించిరి. శాస్త్రపథము నతిక్రమించి వ్యాస్త్రపరము జేశినయడల అష్టబ్రాహ్మణ సర్వసిద్ధాంత

విరోధమైనది. యావచ్ఛాస్త్రపరమని జెప్పిన సౌరమనిపక్షా-
ణించుట కవకాశములేదు గాన శాస్త్రసిద్ధమనునపుడు సౌర
మతమునుమాత్రము గ్రహించుటయనుచితమైయున్నది. లేక
బ్రహ్మోక్త సౌరాద్యష్టవిధ సిద్ధాంతములు ప్రమాణములని
జెప్పుటవలన తదంతఃపాతియగు సౌరమును గ్రహించెదమన్ని
రేని; బ్రాహ్మాదులను విడచి సౌరమునుమాత్రమే పరిగ్రహిం
చుటకు కారణములేదు. ఇదియునుంగాక వరాహకరణము
నందు గ్రహించిన పౌలిశ రోమక వాసిష్ఠ సౌర పైతామ
హ సిద్ధాంతములలో (స్పష్టతరస్సావిత్రః) అను వరాహమిహి
రోక్తినిబట్టి సౌరమెప్రమాణమనుకొనినయెడల, నావరాహ
మిహిరునిచే సాంప్రతికాలిక సౌరమునె పరిగ్రహించినట్లు
వరాహకరణమువలననె దెలియుచున్నది. అనగా వరాహమి
హిరుడు ౪౨౭ శకమందు కరణగ్రంథమునుజేయుచు నప్పటి
కాలమందుండు సౌరమతమును గ్రహించెను. ఆసౌరమందు
కువాసరములు కుజాదిభగణములు చంద్రోచ్చపాతభగణములు
ఆర్యభటతుల్యములైయున్నవి. బుధశీఘ్రభగణములు సాం
ప్రతికాలిక సూర్యసిద్ధాంత భగణములకంటెను ఆర్యభటోక్త
భగణములకంటెను భిన్నములైయున్నవి. ఈవిషయమై ఆ
చార్యులవారి గురువులగు సుధాకరద్వివేది పండితులచే జేయు
వ్యాఖ్యయందు సహేతుకముగ వ్రాయబడియున్నది. గాన
వరాహ మిహిరోక్త సౌరమునుగ్రహించక నిప్పటిసౌరమును

గ్రహించుటచేత నాయాశయము వ్యక్తమైనది. లేక తద్వి
షేకమందు చెప్పినచొప్పున బ్రహ్మ సోమ వాసిష్ఠ సౌరమత
ములు నాలుగును ప్రమాణములుగ గ్రహించుటచేతను శాస్త్ర
సిద్ధమనదగును సౌరమతమని యనవల తెలియించిన బార్హస్పత్య
త్రయమున కప్రమాణము చెప్పవలసివచ్చెను. మరియును
శ్లో॥ సౌరోక్తోపి విధూచ్ఛమంశకలితో వ్యాఖ్యః అనగ గ్రహ
లాఘవకర్త చేసిన సూర్యాదులను చంద్రోచ్చంగళ్ళును, నక్షత్రా
నచంద్రదూరములును సౌరతుల్యాని చెప్పెనను. చంద్రోచ్చగము ప్ర
కృతసిద్ధాంత తుల్యమగా నుండదట చే: గ్రహలాఘవకర్త గ్ర
హించు సౌరము సంస్కృత సౌరమునకు భిన్నమైయున్నదని
చెప్పవలసివచ్చును. [illegible] తమతమ కాలములయం
దు సౌరము బహువిధములుగ భిన్నమైయున్నదని చెప్పవలసి
నది. ఇందుకు దృష్టాంతముగ శ్లో॥ యుగే యుగే మహర్షీ
ణాం స్వయమేవ వివస్వతా। అను సౌరోక్తి వలన ప్రతియు
గమందు మహర్షుల కుపదేశించుటం బట్టి అనేకవిధములైయు
న్నట్లు స్పష్టమగుచున్నది. ఇట్టియునగ్గా సౌరాద్యనేకవి
ధసిద్ధాంతములు తిథ్యాదిసాధనక్రమంబునందు ఏకత్వశోధ
కంబులగుటంబట్టి ప్రమాణభూతంబులని చెప్పుటవలన ఉపపత్తి
లాఘవంబులు తెలియంజేసి తత్ప్రతిపాదితంబులగు సాధనము శాస్త్ర
సిద్ధమని లోకసమాదరణంబు బెట్టుకొంటిమని తెల్పి తదంతర్భూ
తపంచాబ్దములందును గార్గ్య వాసిష్ఠ సిద్ధాంతములయందు స్ఫుట
భిన్న [illegible] సాధనతంత్రంబులు నా. శాస్త్రసిద్ధంబునందు

సూక్ష్మఫలసాధనంబగు మందశీఘ్రఫలములకు సత్కృత్కరణం
బును తత్ఫలంబులను ధనర్ణవ్యత్యాసకల్పనంబును జ్యార్ధప్రమా
ణవైషమ్యంబు మొదలగు తద్భిన్నతంత్రంబును జెప్పియుండు
టంబట్టి తమ స్వేచ్ఛాసంచారంబునకుగూడ యవరోధము కలిగె
ను॥ గాన శాస్త్రసిద్ధపంచాంగమును నెపుడు సౌరమును గ్రహిం
చుట కాచార్యులవారి కనుచితధర్మంబని ఘంటానాదంబుచే
నుద్ఘోషించుచుంటిమి॥

"హేనిం హే తుల్యాలు దుర్జన న్యాయంబున సౌరము గ్ర
హించుదము॥ "శ్లో॥ నయావనం యావనమస్తి యస్మా
దార్యే తథార్యాః ('త్వనార్యాః) కులనాద్రియంతే । న
గౌర వాత్స్వరమతం శ్రియంతే । వాసిష్ఠమప్యాల్లఘుయుక్తి
యుక్తం॥ (గురుయుక్తి శూన్యం)॥ అనురీతిగా సౌరమతమునకు
గురుపోప్రసంగమున గ్రహించగూడదను శిష్టజనోక్తిచే నా
చార్యులవారు సౌరమతమునకు దత్తజలాంజలి నొసంగవలసి
వచ్చెను॥

ఈశ్లోకము సిద్ధాంత శిరోమణియొక్క వాసనాభా
ష్య విశేషార్థచంద్రికయందు జ్యోతిశ్శాస్త్రవిద్వాంసులచే సప్ర
మాణముగ గ్రహించుటవలన నాచేరచింపబడిన విశుద్ధసిద్ధాం
త జగద్గురుశాస్త్ర్యాలో సుపోద్ఘాతమందు విస్తరించియుక్తి
యుక్తముగ వ్యాఖ్యచేయబడినది.

౮. మూలనక్షత్ర విషామృతకాలప్రశంస.

సద్భ్యులచే గ్రహింపు మూలనక్షత్ర విషద్వాదశకాలంబు లను వ్రాయక ఉపేక్షించు నాచార్యులవారి పంచాంగము హోవీధులయందు పరిభ్రమించు మనుజుడు తననిజనివాసంబు గానక పెద్దపహాడులలోనుండు మహావీధులయందు పరిభ్రమించు కాలంబున వృశ్చికదష్టంబుగూడ గలిగిన మనుజునిచందంబున శ్రౌతస్మార్తాది సకలకర్మంబులందును వింశతిదండాత్మక మూలనక్షత్ర విషస్పర్శనంబు చేకూరనత్యంతదుఃఖాబ్ధిమగ్నుండు కావలసివచ్చుచుండెను. ఇదియునుంగాక తమచేశ్లాఘింపబడు నృసింహామువు తిథిచక్రమందు జెప్పిన॥ శ్లో॥ వింశత్యేషట్చ రేధిష్ణ్యశ్చ మూలనక్షత్రస్య పరంవిషం॥ అనుశ్లోకోక్తముగ వింశతి ఘటికాత్మక విషకాలమును విడనాడి షట్పంచాశద్ఘటికాత్మక విషకాలమును మాత్రము వ్రాయుచు। శ్లో॥ అశ్విన్యామష్ట హీనంస్యాద్రోహిణ్యాం ద్వ్యష్టసైర్యుతం। ఆర్ద్రాయాంమనుసంయుక్తం శిష్టస్తేణాషుడివాన్వితం॥ అనుశ్లోకోక్తముగ నశ్వినీ రోహిణ్యార్ద్రాత్రియ వ్యతిరిక్తంబులగు ఇరువదినాలుగునక్షత్రములకున్నూ తత్తదుక్త విషఘటికాపరంబున చతుర్వింశద్దండాత్మక యమృతకాలమును మాత్రము దృక్పంచాంగమందు వ్రాయుటకు వారికేమి సూచితమనిదోచియున్నదో, ఊహించవలెను గాని నీవిషకాలము చేర్చింపియజ

స్వప్రత్యక్షంబు గాకున్నను, శాస్త్రజన్యప్రత్యక్షంబగుటం బట్టి యనేకప్రబంధకర్తలు, అంగీకరించియున్నపుడు అట్టివిషయములను చక్కఁగ పరిశీలించి ముందైనను వ్రాసినయెడల శ్లాఘనీయంబని చెప్పవచ్చును.

౯. వారప్రవృత్తి ప్రశంస.

శ్లో॥ ఉదయాదుదయంవారః॥ అనుపామరజనోక్తిని విడనాడి ఆచార్యులవారు పంచాంగాంతర్వర్తియగు రవ్యాది వారములకు ప్రతిదినంబును ప్రవృత్తి కాలము వ్రాసియున్నారు. ఈప్రవృత్తి కాలంబు శ్రౌతస్మార్తాది సర్వక్రియా కలాపంబునందు పరిగ్రాహ్యంబని సౌరాదిసర్వసిద్ధాంత తో ష్టూయమానయుక్తియుక్తకంబనిగూడ జ్యోతిర్మహావిద్వాంసులచే శ్లాఘింపబడుచున్నది. కాని ఈప్రవృత్తి కాల మీదేశమందర్ధరాత్రికాలసమీపంబు గాన నాసమయమునజేయు క్రియాకలాపంబేమియు లేనందున ప్రాచీనవిద్వాంసులు తదవసరకాలంబునదక్క ప్రతిదినమున లెక్కించి వ్రాసియుంపలేదు గాన కష్టించి ఆచార్యులవారు వ్రాసినందుకు ప్రయోజనముకద్దు.

౧౦. గ్రహణదినకర్తవ్యశ్రాద్ధప్రశంస.

ఆచార్యులవారు పండితపామరపరిగ్రాహ్యంబగు శ్రౌతాది గర్మశాస్త్రమును సంకుచితముగవ్రాసి బృహత్సంహి

శాస్త్రస్మృతిగ్రహమునందుండి పితకాబాహుళ్యమునుమాత్రము లేవ యుండుటచే వీరుధర్మశాస్త్రవిదులైనను వీరినుకుమానితసం బానుబట్టి అవిచారణదోషంబువలన వ్రతాదిధర్మంబులు చలి యకయుండవలెనను యపవాదబాహుళ్యంబును తామునిర్ణయిం చిన ఫాల్గున శు ౧౫ శనివాసరంబున గలి గిన గ్రస్తోదయ సోమోపరాగంబునందుగ లుగు ప్రత్యాబ్దికశ్రాద్ధవిఘ్నయంబు ధృఢపరుచుచున్నది. కాలమాధవ, కాలచంద్రిక, కల్పవల్లి, నిర్ణయసింధు, ధర్మసింధు, ధర్మప్రవృత్తి, మదనరత్న, మదనపారిజాత, హేమాద్రి, మొదలుగాగలమహాప్రబంధంబులందును ఆపస్తంబాశ్వలాయనాది సూత్రములయందును మృతాహపరిత్యాగంబువలన మహాప్రత్యవాయంబు గల్పించి రాత్రియందైనను ముక్త్యనంతరంబున ప్రత్యాబ్దికశ్రాద్ధంబుగావించవలయునవియుద్ఘోషించుచుండగ పుత్రహీనులగు వితంతువులకు రాత్రియందు భోజనార్హతలేనందున నట్టిస్త్రీకర్తృత్వంబగు ప్రత్యాబ్దికశ్రాద్ధపరంబగు॥ శ్లో॥ పతిపుత్రవిహీనాయాః కర్త్రీస్తుగ్రహణాదినే। ఉపవాసవిధానాచ్చద్వితీయె ఒహ్ని మృతాహకం॥ గ్రహణాత్తుద్వితీయొఒహ్నిరజసత్పాత్తుపంచమే॥ అనుధర్మంబు సర్వులకు నుపయోగించు నాచార్యులవారి సాహసంబు లోకాపవాదాస్పదంబునకు మూలంబని తప్పక జెప్పవలసివచ్చినది॥

౧౧. ఛేద్యకచిత్రపట లేఖనప్రశంస.

తమపంచాంగములో జతపరచిన ఛేద్యకచిత్రపరిలేఖనంబునలన సైద్ధాంతిక మనోహరంబై యాచార్యులవారి ది

ద్యాపారీణల్భ్యంబును ప్రకటించుచు విద్వన్మాత్రపరిగ్రాహ్యా
మై యొప్పుచున్నది. కాని జనసామాన్యమున కుపయోగింప
గానందున పంచాంగమునం దనవసరపరిశేఖనంబని తప్పక చె
ప్పవలసివచ్చినది ఇట్టిభేస్యక చిత్రిశిల్పజ్ఞులగు జ్యోతిర్మహావి
ద్వాంసులనేకులున్నను పంచాంగమునందు రచించుటకు జన
సామాన్యము గానందున నుపేక్షితులై యుండిరి॥

౧౨. దినమానపరిశంస.

ఆచార్యులవారు దినమానసాధనవిషయమై సౌరమును
జెప్పినచోప్పున నిరువదినాలుగు ౨౪ అంశలుగల పరమకాం
తివల్ల చరసాధనముచేశి సాధించు దినమానమును శాస్త్రసిద్ధ
పంచాంగమందును ప్రకృతమున వారికిగలుగు ౨౩°-౨౭′ అం
శలుగల పరమకాంతివల్లగలిగిన చరసాధనమునుబట్టి సాధిం
చు దినమానమును దృక్సిద్ధపంచాంగమందును ద్వైవిధ్యముగ
వ్రాయుచు సౌరోక్తాయనాంశలకు గొన్ని యుక్తులను గనప
చి వాటినివిడచి శ్రీ రాజరాజవర్మగారు దాదాశాస్త్రిగారు
కేరోపంథుగారు బాపు దేవశాస్త్రిలవారు మొదలగు జ్యోతి
ర్మహావిద్వాంసుల యుపన్యాసములను గనపరుచుచు దృక్సిద్ధ
శాస్త్రీయమధ్య సూర్యద్వయాంతరాళ రూపములగు అయ
నాంశములను ప్రకృతమున యంగీకరించియున్నారు. ముం
దు వారికి యెట్టితోనగలతో లేకయుండు గాన నావిచారణీ

యమాలు ప్రకృతమున ఛాయార్కునివలన సాధించు అయనాంశములను గ్రహించి సౌరోక్తాయనాంశములను విడనాడినట్లు అఛాయార్కునివలన పరమక్రాంతిని సాధించి, చతుర్వింశతిలవాత్మక సౌరోక్త పరమక్రాంతి త్యజించుట కవంగీకారంబుగ వ్రాయు మధ్యమమాన స్వల్పాంతరాది యుక్తి లేఖనంబు అసందర్భంబును ప్రత్యక్షధర్మవిరుద్ధంబును స్వోక్తివైపరీత్యంబునునై యున్నది. ఈయమార్గమును బట్టియె సూర్యసిద్ధాంత తిథ్యాద్యంత నిర్ణయముకూడ నుచితమైయున్నదని నాకిపుడు తోచుచున్నది. అనుమొదలు, ఈ సంవత్సరమునకుమాత్రము కర్తవ్యాంశములోచక అందరివలె జేయబడినది. ముందిట్లుచేయుటను యుక్తమని తోచలేదు అనువరకుగల లేఖనముకు ఋషికల్పులగు మహావిద్వాంసులచే నిర్ణయించతగిన భాగమైయున్నది. మాదృశులకు శక్యముగాదు. అను స్వోక్తిచే విరోధము సంభవించినది ఋషికల్పనములగు సౌరాదులను జక్కగ పరీక్షించిన సద్ధర్మములను చక్కగ బోధించుచుండియుండగ వీరికి విరుద్ధలేఖనప్రసంగ సంగతిగలుగుటెట్లు, సౌరోక్త పరమక్రాంతికి మధ్యమమాన స్వల్పాంతరాద్యుక్తులను విడచి సౌరకాలీనపరంబుజేసి ప్రకృతపరమక్రాంతినను సరించి ప్రథమలేఖనోక్తులనుదృఢపరుచుకుంటు తదనుసారిగజేయు దినమానమునుబట్టియె తిథ్యాద్యంత నిర్ణయమును జేసినయెడల అతిశ్లాఘనీయమని దప్పక చెప్పవచ్చును. లేనియెడల తాపేర్పరచిన శాస్త్రదృక్సిద్ధయు పంచాంగ

మానుండు దినమానభేదములవలన ప్రత్యక్షప్రమాణవిరుద్ధంబు సం రించుకొనుటకు నుపాయాంతరంబులేదు.

ఇచట నాచార్యులవారు శాస్త్రసిద్ధమనునప్పుడు సౌర మును గ్రహించిరి గాన వారిసౌరమత దృక్సిద్ధాహోరాత్రు లనుగూర్చి కొంచము విచారించుదము కర్కాటకాయనదినం బునందు పరమదినమానము మకరాయన దినమందు పరమక్ష యదినమానము ఉక్తవిపరీతదినంబులగు మకరాయన కర్కాట కాయన దినంబులందు రాత్రిమానముగూడ పరమంబునొందు ను ఆదినరాత్రిమానంబులు రెండునుగలసి రవిసావనాహో రాత్రిప్రమాణంబగును. గాన వారియుభయ పంచాంగముల యందుగల పరమదిన పరమక్షయదిన మానముల నిచట కనుప రచెదము.

	సౌరమతం.	దృక్సిద్ధాంతం.
పరమదినమానము	౩౨-౪౧	౩౨-౫౦
పరమక్షయదినమానము	౨౭ ౧౯	౨౭ ౩౪

ఉభయదినములయందు గలుగు అహోరాత్రిమానం ఇదినాక్షత్రాహోరాత్రి సమమైయున్నది.	౬౦-౦	౬౦-౨౪ ఇదిసావనాహోరాత్రిప్రమాణముకన్న నధికమైయున్నది.

తమశాస్త్రసిద్ధమగు సౌరమతము సంపాదించు నది సావనాహోరాత్రిప్రమాణ తుల్యములగు పరమదిన పరమక్ష య దినమానములు సౌరవిరుద్ధమగు నాక్షత్రాహోరాత్రిమా

నతుల్యములుగా నెంచి సాధించిరి గాని వీరిమహిమాతిశయ
ముచే నుభయ పంచాంగములలో రవిసావనదినరాత్రి మాన
ములకు ప్రక్రియభంగము లేకుండగను మొదటినుంచి తుదవరకు
తిధ్యాదులయందుగూడ షష్టిదండాత్మక సావనాహోరా
త్రిమానమును నెవాశిరి. దృక్పంచాంగమందు వ్రాశినపరమ
క్షయపిన ప్రమాణ తుల్యమగు రవిసావనాహోరాత్రమానము
మేషాదిసంక్రాంతులయందు౫-౯-౧౦-౧౧ వినాడికలధికము
గనుండు షష్టిదండాత్మకకాలముకంటె చతుర్వింశ ద్విఘటి
కాధిక షష్టిదండాత్మకముగ వ్రాశియుండిరి గాన వారిప్ర
క్రియభంగమెగాక విరుద్ధప్రసంగమున్నూ కలిగినది.

జ్ఞాపకమువచ్చినది. పొరపాటు.

ఆచార్యులవారు తమశాస్త్రదృక్సిద్ధోభయ పంచాంగ
ములయందు శాస్త్రసిద్ధ రవిసావనాహోరాత్రిప్రమాణమగున
ట్లు కర్కాటమకరాయనదినీయ రవిసావనాహోరాత్ర ప్రమాణ
మందుగల అధికవినాడికలు ౧౨ చొ॥ ఉభయపంచాంగముల
యందున్నూ రెండహోరాత్రులకు ౨౨ వినాడికలు కొంచ
మించుమించుగ దృక్సిద్ధపంచాంగమందు కర్కాటమకరాయన
దినములయందు వ్రాసియున్నారు. కాబట్టి వీరినిచూడగ
పొరపాటుగానరాదు. విచారించగ వీరు అహర్గణితక్రి
మము నొందకనె అతిసుకుమారము చేతను ప్రాతపుస్తకముల
యందుగల నృసింహాపపకములయందుండే హారద్ధమును (అంద
రిపుస్తకములలో అనేకవిధములుగ నన్నది.) గ్రహించి అ

హోరాత్రమంతయు పూర్ణముగనొంది మలచటినమునుగూ
డ మిగిలియుండు తిథ్యాదికమును వ్రాయుటలో పూర్వపు
బనిచదువులయందు జెప్పినచొప్పున రాత్రింబవళ్ళు అరువదిగ
డియలను సామిపత్రికారము వ్రాసియుండిరికాబోలు ఆకార
ణముచేతనే అంతటను అరువదిఘడియల యహోరాత్రమునె
వాడిరి. దృక్పంచాంగమందుఅటువలెగాక వీరు గ్రీన్‌విచ్ నా
టికల్ ఆల్మనక్ యందున్నా ప్యారిస్ ఆల్మనక్ యందున్నాగ
లనూరాత్యాది దృగ్గ్రహములను స్వరేఖాసంపాదితులుగాచేసి
నిరయనులనుగావించి లోకమునకలంకరించిరి, తెలియడల ఇంత
కంతగణితశాస్త్రమును పొందియుండలేక సుకుమారతనముచే యుం
దువారికింత గణితసముద్రతరణంబును జేసియుండలేదని నాన
మ్మికగాన లండీయదృగ్గ్రహములను స్వదేశసంపాదితులుగాజే
యుసమయమున గలుగువ్యత్యాసమని చెప్పకతప్పదు. ఇది
వరకెచటను ఎప్పుడును వీరిపంచాంగముగానరానందున ప్రి
క్రియాంశమందు (తంత్రమందు) నిపుణులైయుండిరట్టితోచ
రాదు గానిఅర్థికాంశమందలి విద్వద్వరిష్ఠులని వినియుంటిమి
గనుకనె ఇట్టిగణితశాస్త్రమును ఆచార్యులవారు బొందియుండు
టంబట్టియె వీరు జ్యోతిషతంత్ర స్వతంత్రులని బిలువబడుచుం
టిరి. ఇదియంతయు వీరు తాండవకృష్ణులుగాన వీరిపుణ్యా
తిశయమునగలిగిన యశోవిశేషంబు గాని విద్యాప్రాగల్భ్య
గాదు. చిరకాలమునుంచి లోకరంజకంబగు జ్యోతి

తెలియుటకును మేముప్రౌఢులమైయుండినను వారికివలె మాకు తంత్రస్వతంత్రతను బిలువబడియుండుట లేదుగదా ! .

కింవాక్యైశవ భాషణేనబహునా పు॥

తె॥ అను శ్రీకృష్ణకర్ణామృతోక్తి చందంబున గలిగియున్న దిగదా !

విజ్ఞాపనము.

పండితవామనులెల్లరకును దెల్లమగునటుల తేటతెనుగుతో స్థాలీపులాకముగ నీపదిరెండు ప్రశంసలనుమాత్రము వ్రాసితిని గాన నీమండన ఖండనరూపమగు వావాక్యఘటితయంపలి తప్పులు కప్పులకుప్పలుగ నుండినను॥ శ్లో॥ ప్రత్రాంగవవత్త్రైవమధురం తద్బాల్యసంజల్పవత్ ॥ అనుకాళిదాసోక్తిచే బాలుని మృదుమధురవాక్యంబు చందంబునను కలహంసల నీరక్షీరవిభాగంబుచందంబునను, జ్యోతిర్మహా విద్వాంసులెల్లరును అంజలి సుగుణములను గ్రహించియానందింతురుగాక.

శ్రీముచ్చిమలపాటి మరిడయ్యాసిద్ధాంతి సోమ
యాజి జగద్దీపికా కారులచే రచింప
బడి తాండవకృష్ణీయ మండన
ఖండనం జయతి.

వకాంబికా కృపయా

శ్రీ శ్రీ శ్రీ